క్లుప్తంగా

కళాశాల గుర్తింపు రద్దు చేయాలి



ఆర్మూర్‌టౌన్: మేడ్చల్ జిల్లా ఫీర్జాదిగూడలో గల శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న వర్ష అనే విద్యార్థి మృతిపై విచారణ జరిపి, కాలేజీ గుర్తింపు రద్దు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎం నరేందర్ డిమాండ్ చేశారు. ఆర్మూర్‌లో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో కళాశాల గుర్తింపు రద్దు చేయాలని ర్యాలీ నిర్వహించి కళాశాల యజమాన్యం దిష్టి బొమ్మ దహనం చేశారు. యాజమాన్యం ఒత్తిడితోనే విద్యార్థి ఆత్మహత్య చేసుకుందని ఆరోపించారు. నాయకులు నిఖిల్, మహేష్, చందు, రవి పాల్గొన్నారు.

కంప్యూటర్ వితరణ..



బాల్కొండ: ముప్కాల్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి స్థానిక రిటైర్డ్ ఉపాధ్యాయుడు అంజయ్య కంప్యూటర్‌ను అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవాలన్నారు. ఎస్‌వో వినోదా, సాగర్ రెడ్డి, కనకయ్య గౌడ్, గంగాధర్, పుష్పనాథ్ పాల్గొన్నారు.

పాఠశాలకు కుక్కర్లు..



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్‌లోని ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో శుక్రవారం రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో రెండు 10 లీటర్ల కుక్కర్లు అందజేశారు. రోటరీ అధ్యక్షుడు గోపీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయిలో స్థిరపడాలన్నారు. పాఠశాల, తల్లిదండ్రుల పేరును నిలబెట్టలన్నారు. పాఠశాలకు గోనే దామోదర్ రెండు కుక్కర్లు అందజేయడంతో ఆయనను అభినందనలు తెలిపారు. పాఠశాల హెచ్‌ఎం లక్ష్మీనర్సయ్య, రోటరి సెక్రెటరీ తులసి పట్వారీ, లక్ష్మీనారాయణ, ప్రవీణ్ పవార్, ప్రాజెక్ట్ చైర్మన్ గోనె దాము పాల్గొన్నారు.

జెంటిల్‌కిడ్స్ పాఠశాలలో బ్లూ డే



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్‌లో జెంటిల్ కిడ్స్ పాఠశాలలో శుక్రవారం బ్లూ డే ను జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ లత, కరస్పాండెంట్ గుజరాతి ప్రకాష్ పాల్గొన్నారు.

రేషన్‌కార్డులు అందించాలి



ఎడపల్లి: రేషన్‌కార్డు లేక బియ్యానికి దూరమైన నిరుపేదలకు రేషన్‌కార్డులు, డబుల్‌బెడ్ రూమ్‌లు అందించాలని అఖిలభారత ప్రగతిశీలా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండ్ల గంగాధర్ కోరారు. శుక్రవారం జంలం గ్రామంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం గ్రామ కమిటీ సమావేశం జరిగింది. సమగ్ర సర్వే జరిపి రేషన్‌కార్డు లేని వారికి రేషన్‌కార్డులు, అర్హులైన వారికి డబుల్‌బెడ్‌రూమ్‌లు అందించాలన్నారు. మల్లేష్, నారాయణ, లక్ష్మణ్, నాగయ్య, సాయిలు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్ దరఖాస్తు గడువు పొడిగించాలి



బోధన్: రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులు స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకునేందుకు గడువును పొడిగించాలని ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ కార్యదర్శి సాయికుమార్ కోరారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఆయన మాట్లాడారు. ఈ నెల 31 దరఖాస్తు చేసుకునేందుకు గడువు ముగియనుండటంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల కోసం తహసీల్ ఆఫీసుల్లో విద్యార్థులు దరఖాస్తులు చేసుకుని రెండు నెలలు కావస్తున్న చాల చోట్ల అందరికీ ధృవీకరపత్రాలు అందని పరిస్థితులున్నాయని తెలిపారు. అలాగే ప్రస్తుతం డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు కొనసాగుతున్నాయన్నారు.

కొనసాగుతున్న ప్రజాపాలన



రెంజల్‌లో దరఖాస్తులను పరిశీలిస్తున్న ఆర్‌డీవో రాజాగౌడ్



ఆర్మూర్‌లో ఆర్డీవో వినోద్‌కుమార్



పచ్చలనడ్కుడలో ప్రజాపాలన గ్రామసభ



దత్తాపూర్‌లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న జెడ్పీ చైర్మన్ విఠల్ రావు, అధికారులు

సాక్షి, నెట్‌వర్క్: ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమం లో కొనసాగుతోంది. శుక్రవారం ఆయా గ్రామాల్లో అధికారులు, సిబ్బంది ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు పరిశీలించారు. డొంకేశ్వర్ మండలం దత్తాపూర్, మాక్లూర్ మండలం గుత్పలో జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు మాట్లాడుతూ అర్హులైన పేదలందరూ ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఆర్మూర్ పట్టణం, మండలంలోని పిప్రి, ఫత్తేపూర్ గ్రామాల్లో చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని ఆర్డీవో వినోద్ కుమార్ పరిశీలించారు. మెండోరాలో జెడ్పీ డిప్యూటీ సీఈవో సుందర్‌వర్ధన్ మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డు లేని వారికి తొలుత కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని రుద్రూర్ గ్రామసభలో పలువురు డిమాండ్ చేశారు. అధికారులు మాట్లాడుతూ.. ప్రజా పాలన దరఖాస్తు ఫారాలు సంబంధిత జీపీలు, వార్డుల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. వాటిని తీసుకోవాలని సూచించారు. జిరాక్స్ తీసిన పేపర్లను అనుమతించమని పేర్కొన్నారు.



రాకాసీపేట్‌లో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పద్మా శరత్‌రెడ్డి



రుద్రూర్‌లో మాట్లాడుతున్న జెడ్పీటీసీ గంగారాం



మల్లారంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీవో చందర్‌నాయక్



నీలాలో దరఖాస్తులను స్వీకరిస్తున్న సిబ్బంది



కోనసముందర్‌లో ప్రజాపాలన కార్యక్రమానికి హాజరైన ప్రజలు



నందిపేట మండలం కుద్వాన్‌పూర్‌లో..

ఆధార్ సెంటర్లు పెంచాలి



ఆర్మూర్‌టౌన్: నూతన ఆధార్‌కార్డు, అప్‌డేట్ కోసం పట్టణంలో ఆధార్‌కార్డు సెంటర్‌ల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారని బీజేపీ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నర్సింహారెడ్డి అన్నారు. ఆధార్ సెంటర్ల సంఖ్యను పెంచాలని ఆయన కోరారు. ఈ మేరకు శుక్రవారం డిప్యూటీ తహసీల్దార్ విజయ్ కాంత్‌కు వినతి పత్రం అందజేశారు. బీజేపీ పట్టణాధ్యక్షుడు ద్యాగ ఉదయ్, విజయానంద్, పెద్దోల్ల భరత్, ఉదయ్‌గౌడ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేయాలి



బోధన్: లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రామకృష్ణ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆర్డీవో ఆఫీసులో డీఏవో విఠల్‌కు వినతిపత్రం అందజేశారు. గతంలోనే పలువురికి డబ్బులు మంజూరయ్యాయని, ఎన్నికల కోడ్ కారణంగా చెక్కులు పంపిణీ చేయలేదని పేర్కొన్నారు.

బడి బయట ఉన్న దివ్యాంగులను గుర్తించాలి

ఆర్మూర్: బడి బయట ఉన్న దివ్యాంగులను గుర్తించి వారిని సమీపంలోని పాఠశాలల్లో చేర్పించాలని సమగ్ర శిక్ష సహిత విద్యా (ఐఈ) జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రావు సూచించారు. ఆర్మూర్‌లోని భవిత ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రాన్ని ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. భవిత కేంద్రంలో దివ్యాంగులకు అందిస్తున్న సేవలను ఐఈఆర్పీ కిషన్‌ను అడిగి తెలుసుకొని రికార్డులను పరిశీలించారు. సెరిబ్రల్ పాల్సీతో బాధపడుతున్న దివ్యాంగులకు ప్రతీ శుక్రవారం నిర్వహించే ఫిజియోథెరపి వైద్య శిబిరాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చే నెల 11 వరకు దివ్యాంగుల గుర్తింపు కోసం సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఫిజియోథెరపి వైద్యురాలు రేణుక, సీజీవీ సైదా బేగం ఉన్నారు.



భవిత కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న సమగ్ర శిక్ష జిల్లా ఐఈ కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రావు

ఘనంగా శ్రీరాముడి అక్షింతల శోభాయాత్ర

రుద్రూర్/ఎడపల్లి: అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముని ఆశీర్వాద అక్షింతల కలశ శోభాయాత్రను శుక్రవారం రుద్రూర్, ఎడపల్లి మండలం ధర్మారంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో అక్షింతలకు స్వాగతం పలికారు.



ఎడపల్లి మండలం ధర్మారంలో..



రుద్రూర్‌లో శ్రీరాముడి అక్షింతల శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

నేడు రాణాకలాన్‌కు ఎంపీ

ఎడపల్లి: ఎడపల్లి మండలంలోని రాణాకలాన్‌లో శనివారం ఎంపీ అర్వింద్ పర్యటించనున్నారు. ఆయన వికసిత్ భారత్ కార్యక్రమంలో పాల్గొంటారని బీజేపీ మండలాధ్యక్షుడు కోలా ఇంద్రకరణ్ తెలిపారు. మండలంలోని బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

దంత వైద్య శిబిరం



మాక్లూర్: దంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దంత వైద్యుడు శీనునాయక్ సూచించారు. శుక్రవారం కల్లేడి ప్రభుత్వ పాఠశాలలో నిజామాబాద్ శీనునాయక్ డెంటల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. విద్యార్థులకు దంత పరీక్షలు చేసి, మందులు అందజేశారు.

రామ మందిరం ప్రారంభోత్సవానికి ఆహ్వానాలు



నిజామాబాద్ సిటీ: అయోధ్యలో జనవరి 22న రామమందిర ప్రారంభోత్సవానికి ఆహ్వాన పత్రికలను జిల్లాలోని పలువురు స్వామీజీలకు వీహెచ్‌పీ ఇందూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అందజేశారు. నందిపేట్ పలుగుట్ట మంగి రాములు మహరాజుకు, మల్లారం లింగేశ్వర గుట్ట పిట్ల కృష్ణ మహరాజుకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు దినేష్ ఠాగూర్, కార్యదర్శి గాజుల దయానంద్, విభాగ్ కార్యదర్శి కృష్ణ, విభాగ్ ధర్మాచార్య సంపర్క్ కత్రాజ్ నరేందర్ పాల్గొన్నారు.

కాలేజీపై చర్యలు తీసుకోవాలి

బోధన్‌టౌన్: బోధన్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలపై చర్యలు చేపట్టాలని ఏబీవీపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఏబీవీపీ నాయకులు మాట్లాడారు. డిగ్రీ పూర్తయిన విద్యార్థులకు టీసీ ఇవ్వకుండా ఫీజులు కట్టాలని కళాశాల యాజమాన్యం ఇబ్బందులకు గురి చేస్తుందని, కనీస వసతులు లేకుండా కళాశాలను నడిపిస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కళాశాలపై చర్యలు చేపట్టి, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. నవదీప్, విజయ్, ధన్‌రాజ్, ప్రశాంత్, నితిన్, జావర్ సింగ్, శ్రవణ్‌కుమార్ ఉన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న ఏబీవీపీ నాయకులు

నేడు బోధన్‌లో పెన్షనర్స్ డే

బోధన్: తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం బోధన్ వీక్లిమార్కెట్ సమీపంలో గల గోశాల భవన్‌లో పెన్షనర్స్ డే నిర్వహించనున్నారు. ముఖ్య అతిథులుగా బోధన్ మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డి, ఆర్డీవో రాజాగౌడ్‌ను ఆహ్వానించామని అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం తెలిపారు. సంఘ సభ్యులు పాల్గొనాలని కోరారు.

సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ



డొంకేశ్వర్: డొంకేశ్వర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం సొసైటీ చైర్మన్ భరత్‌రాజ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులకు, రైతులకు క్యాలెండర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు రాజరెడ్డి, డైరెక్టర్లు పెంటన్న, గంగారెడ్డి, ముత్యం, సంజీవ్, గంగాధర్, ముత్తెన్న, రాజేశ్వర్ రెడ్డి, చిన్నారెడ్డి, రాజన్న, మహిళా డైరెక్టర్లు, కార్యదర్శి కృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నియామకం

పెర్కిట్: ఎమ్మార్పీఎస్ ఆర్మూర్ మండలాధ్యక్షుడిగా మామిడిపల్లికి చెందిన నాగం శ్రీనివాస్ నియమితులయ్యారు. ఆర్మూర్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శనిగరం మురళీకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై నాగం శ్రీనివాస్‌ను మండల అధ్యక్షునిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. మురళీకృష్ణ మాదిగ మాట్లాడుతూ రానున్న రోజుల్లో వర్గీకరణ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కనక ప్రమోద్, ప్రధాన కార్యదర్శి నాగం రాజేష్, సట్లపల్లి హరీష్, నల్లూరి నిఖిల్, నాగం గంగాధర్, సంజయ్, ప్రదీప్, సందీప్, అనిల్, అరుణ్ పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన ఎంపీటీసీలు

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి), సాంపల్లి, బర్ధిపూర్, సుద్దులం గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు నర్సింగరావు, బిక్యానాయక్, కృష్ణవేణి, గోదావరి శుక్రవారం రూరల్ ఎమ్మెల్యే ఆర్ భూపతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారి మెడలో కండువాలు వేసి ఎమ్మెల్యే వారిని పార్టీలోకి ఆహ్వానించారు. మొదట కాంగ్రెస్ తరపున ఎంపీటీసీగా గెలిచిన నర్సింగ్‌రావు అనంతరం బీఆర్‌ఎస్‌లో చేరారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో తిరిగి సొంత పార్టీలో చేరారు. బీఆర్‌ఎస్ ఎంపీటీసీలుగా ఉన్న బిక్యానాయక్, కృష్ణవేణి, గోదావరి కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కంచెట్టి గంగాదర్, పొలసాని శ్రీనివాస్, ఎంపీటీసీ సీహెచ్‌నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

డీబీ తండా సర్పంచ్..

ధర్పల్లి: మండలంలోని ధనం బాండ తండా సర్పంచ్ నరేందర్ శుక్రవారం ఎమ్మెల్యే భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నాయకులు మనోహర్‌రెడ్డి, కృష్ణ, గంగారెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్‌అర్బన్: జిల్లాలో శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యాసంస్థలు అక్రమ అడ్మిషన్లకు పాల్పడుతున్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం డీఈవో దుర్గాప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు.



2న కలెక్టరేట్ ఎదుట ధర్నా

నిజామాబాద్ అర్బన్: బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చే నెల 2న కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపడుతామని మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రపాణి శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారికి నోటీసు అందజేశారు. మధ్యాహ్న భోజన కార్మికులు అందరూ కూడా మంగళవా రం స్కూళ్లలో వంట బంద్ చేసి కలెక్టర్ ఆఫీస్ దగ్గరికి ధర్నాకు రావాలని కోరారు. సంఘం అ ధ్యక్షురాలు బైరి సాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సెలవులకు అనుమతించాలని వినతి

సుభాష్‌నగర్: ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు చేసిన పూర్వ వీఆర్‌ఏలకు ఎంప్లాయీ ఐడీలు, ఐదు నెలల జీతాలు ఇవ్వాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. జీతాలు ఇచ్చే వరకూ సామూహిక సెలవులు తీసుకోవాలని నిర్ణయించి అనుమతి కోసం శుక్రవారం మున్సిపల్ కమిషనర్, నిజామాబాద్ ఆర్డీవోతోపాటు ఆయా శాఖల అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. జేఏసీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పూర్వ వీఆర్‌ఏలకు 5 నెలలుగా జీతాలు ఇవ్వడంలేదని, ఎంప్లాయీ ఐడీ ఇంతవరకూ రాకపోవడంతో మానసిక వేదనకు గురవుతున్నామన్నారు. ఇతర జిల్లాలకు బదిలీపై వెళ్లిన వారు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నేటి నుంచి అన్ని శాఖల పూర్వ వీఆర్‌ఏలు సెలవులు తీసుకుంటున్నామన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 – బద్మాష్ గాళ్లకు..(తెలుగు) -12.25
హాయ్‌నాన్న(తెలుగు)- 3.15
ఉమాపతి(తెలుగు)- 6.30, డంకీ (హిందీ)- 10.00
స్క్రీన్-2 – సలార్ (తెలుగు)- 11.00, 2.35, 6.10, 9.45
స్క్రీన్-3 – డెవిల్(తెలుగు) - 12.00, 3.10, 6.20, 9.30
స్క్రీన్-4 – సలార్ (తెలుగు) - 12.15, 10.10
బాబుల్‌గమ్ - 3.50, 7.00

వైభవంగా అయ్యప్ప విగ్రహ ప్రతిష్ఠాపన



కమ్మర్‌పల్లి: మండలంలోని ఉప్లూర్‌లో అయ్యప్ప స్వామి సేవా సమితి, వీడీసీ ఆధ్వర్యంలో శుక్రవారం అయ్యప్ప విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు. అవధూత దత్తపీఠం ఆస్థాన విద్వాంసులు, చండీ ఉపాసకులు కొడకండ్ల శ్రీరామశరణ్‌శర్మ నేతృత్వంలో అంగడి మఠం పండితులు భువనేశ్వరయ్య, వేదపండితులు విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించారు. గురుస్వాములు నగేష్‌శర్మ, వినోద్, పవన్, తిరుపతిరెడ్డి, శ్యామ్ పాల్గొన్నారు.